


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబర్ 19, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## చాలెంజ్ చేస్తున్నా.. వస్తా పద

- సీఎం రేవంత్‌రెడ్డి
- సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు
- నేటి ఉదయం 9 గంటలకు స్వయంగా మీ ఇంటికి వస్తా
- మూసీ, ప్రాజెక్టుల నిర్వాసితుల వద్దకు వెళ్లేందుకు సిద్ధం
- ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం



## బాల్యవివాహం సామాజిక దురాచారం

- వ్యక్తిగత చట్టాలు..
- బాల్యవివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవు
- సుప్రీం స్పష్టీకరణ.. మార్గదర్శకాల జారీ
- చట్టం అమలుకు జిల్లా స్థాయిలో
- ప్రత్యేక అధికారులు, పోలీసు విభాగం 3 నెలలకోమారు సర్వే

2లో



## వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి ఖుష్బూ!

2లో



# అపరిచితుడిలా రేవంత్ మాటలు

- మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం
- మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- మూసీలో వరదలు వచ్చినా.. నీళ్లునిలిచే ప్రసక్తే లేదు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్

05





గ్రూప్ -4 ఉద్యోగ

## అభ్యర్థులు ఆందోళన

**అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబర్ 18:** గాంధీ భవన్ వద్ద గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు. కొందరు గ్రూప్ -2,

మిగతా 2 లో

## ఆలయాలపై దాడులు జరుగుతున్నా చర్యలేవీ

**కాంగ్రెస్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఈటెల**

04




# రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

**హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున ఆందోళన**

**ర్యాలీలను అడ్డుకొని లాఠీలు ఝుళిపించిన పోలీసులు**



చిక్కడపల్లి (హైదరాబాద్)/కరీంనగర్ టౌన్: మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలని, జీఓ నంబర్ 29 రద్దు చే యాలని డిమాండ్ చేస్తూ గ్రూప్-1 అభ్యర్థులు శుక్రవారం మరోసారి నిరసనలకు దిగారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహిస్తూ రావడంతో నగరంలోని అశోక్‌నగర్, గాంధీనగర్, ఆంధ్రా కేఫ్, జవహర్‌నగర్‌లలో రోడ్లు కిక్కిరిసిపోయాయి. భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే అభ్యర్థులను అదుపు చేయడం వారికి కష్టతరంగా మారింది. చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు సీతయ్య, రాంబాబు, ఎస్ఐలు, సిబ్బంది లాఠీలకు పనిచెప్పారు. దీంతో విద్యార్థులు వీధుల్లోకి పరుగెత్తారు. పోలీసులు వారిని తరుముతూ వెళ్లి చెదరగొట్టారు. ఈ క్రమంలో కొందరికి

(మిగతా 2వ పేజీలో)



2లో

## మియాపూర్‌లో చిరుత

భయాందోళనలో స్థానికులు




5లో

## ఐటీ ఎగుమతులు, ఆర్థికవృద్ధిలో జీసీసీ కీలకం

టీహబ్‌లో జరిగిన జీసీసీ ఇన్నోవేషన్ సమ్మిట్-2024లో మంత్రి శ్రీధర్‌బాబు

# స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు

- అదానీ ఫౌండేషన్ భారీ విరాళం
- సీఎం రేవంత్‌కు చెక్కు ఇచ్చిన గౌతమ్ అదానీ
- వర్సిటీకి తమ సహకారం ఉంటుందని హామీ
- వర్సిటీ ప్రకటించాక భారీ కార్పొరేట్ విరాళం ఇదే
- 500 కోట్ల కార్పస్ లక్ష్యంగా పెట్టుకున్న సర్కారు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి భారీ విరాళం అందింది. దానికి అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్ల విరాళాన్ని

(మిగతా 2వ పేజీలో)

## మూసీపై రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

కత్తి పెట్టినా పర్యావరణ వేత్తలతో సూచనతో దామగుండం భూ అప్పగింత జీఓను అమలు చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ద్వారా మూసీ ప్రక్షాళన, సుందరీకరణ, పునరుజ్జీవం కోసం రూ.16వేల కోట్లతో పేదలను నిరాశ్రయులను చేయకుండా 9 ప్రపంచ స్థాయి కన్సల్టెంట్లతో ప్రణాళికలు సిద్ధం చేశాం. మేము చేసిన పనులు చూపేందుకు శనివారం సిటీ ఎమ్మెల్యేలతో కలిసి నాగోల్‌కు వెళతాం. 31 ఎస్‌టీపీలు పూర్తయితే నల్లగొండకు స్వచ్ఛమైన నీరు వెళుదనే విషయాన్ని గావుకేకలు, పెడ‘బ్బలు పెడుతున్న నల్లగొండ మంత్రులు తెలుసుకోవాలి.

### గూగుల్ ఫొటోలతో ప్రజెంటేషన్

గూగుల్ నుంచి కాపీ కొట్టిన ఫొటోలతో రూ.లక్షన్నర కోట్ల ప్రాజెక్టు అంటూ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల అఫిడవిట్‌లో రూ.30 కోట్లు ఆస్తులు చూపించిన రేవంత్ డిజైన్లు వద్దంటే కన్సల్టెంట్లకు రూ.140 కోట్లు ఆస్తులు అమ్మి ఇస్తా అంటున్నాడు. నోటికొచ్చింది వాగి దొరికిపోవడం సీఎంకు అలవాటు. మూసీ ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలు వస్తే మళ్లీ ఫోర్త్ సిటీ ఎందుకు. రీజువెనేషన్ స్పెల్లింగ్‌ను చూడకుండా రాస్తే ఆయనకు రూ.50 లక్షలు పట్టే బ్యాగ్‌ను బహుమానంగా ఇస్తా. మాపై అనేక ఆరోపణలు చేసిన సీఎం ఎందుకు విచారణ జరపించడం లేదు. మూసీ సహా అన్ని అంశాలపై అసెంబ్లీలో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నా, మూక మాదిరిగా అధికార పక్షం మా గొంతు నొక్కుతోంది. ముఖ్యమంత్రి మానసిక పరిస్థితి మీద అనుమానం ఉంది. ఆయన్ను ఆ విధంగా వదిలిపెట్టవద్దని వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి’అని కేటీఆర్ తన ప్రజెంటేషన్ ముగించారు.

## మియాపూర్‌లో చిరుత..

హైదరాబాద్: అడవుల్లో ఉండే చిరుత భాగ్యనగరంలోకి ఎంటరైంది. శుక్రవారం(అక్టోబర్ 18)మియాపూర్ లో చిరుత సంచరించడం సంచలనం రేపింది. చిరుత సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఏకంగా మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక భాగంలో చిరతు సంచరించింది. స్థానికుల సమాచారంతో చిరుత సంచరించిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో చిరుత కోసం పోలీసులు గాలిస్తున్నారు. చిరుత సంచరిస్తున్న వీడియోను స్థానికులు ఫోన్‌లో బందించారు.

## ఆర్నెల్లు ఏం చేశారు?

హైదరాబాద్: గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదాకు హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఇందులో జోక్యం చేసుకోవడానికి అప్పీళ్లలో ఎలాంటి మెరిట్స్ లేవని వ్యాఖ్యానించింది. అప్పిలెంట్ల (పిటిషన్ వేసిన అభ్యర్థులు) తీరును తప్పుబట్టింది. ‘ఫిబ్రవరిలో రీ నోటిఫికేషన్ ఇస్తే ఆగస్టులో సవాల్ చేస్తారా? ప్రిలిమ్స్ కూడా రాసి, ఫలితాలు విడుదల చేసిన తర్వాత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారా?’ అని ప్రశ్నించింది. మెయిన్స్‌కు అర్హత సాధించిన 31,383 మందిలో 90 శాతం పరీక్షల హాల్ టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారి ఆశలపై నీళ్లు చల్లలేం. అధికారులు కూడా సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేశారు. మరో రెండురోజుల్లో పరీక్ష అనగా ఇప్పుడు వాయిదా వేయడం సరికాదు. సింగిల్ జడ్జి అన్ని అంశాలు పరిశీలించిన తర్వాతే తీర్పునిచ్చారు. ఈ అప్పీళ్లను కొట్టివేస్తున్నాం..’ అని జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి ధర్మాసనం శుక్రవారం తీర్పునిచ్చింది.

### సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీళ్లు

గ్రూప్%-%1 ప్రిలిమినరీ ‘కీ’లో తప్పులను, ఎస్టీ రిజర్వేషన్ల పెంపును, రీ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దామోదర్‌రెడ్డితో పాటు మరో ఏడుగురు హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. టీఎస్‌పీఎస్సీ వాదనలతో ఏకీభవిస్తూ పిటిషన్లను కొట్టివేశారు. సాంకేతిక అంశాలను నిపుణుల కమిటీలకే వదిలేయాలని కోర్టుల జోక్యం కూడదని తీర్పునిచ్చారు. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ పిటిషనర్లు రెండు అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి ధర్మాసనం విచారణ చేపట్టింది.

### రీ నోటిఫికేషన్‌తో అర్హులు పెరిగారు..

పిటిషనర్ల తరఫు న్యాయవాదులు శివ, సుధీర్ వాదనలు వినిపిస్తూ.. ‘రీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్‌కు అధికారం లేదు. ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి 2024లో మళ్లీ ఇవ్వడంతో రెండేళ్లలో అర్హులు పెరిగారు. దరఖాస్తుల గడువు ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం అని చెప్పిన కమిషన్ రెండురోజులు పెంచింది. దీంతో దాదాపు 20 వేల దరఖాస్తులు పెరిగాయి. ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచారు. తొలి నోటిఫికేషన్ నాటికి ఈ రిజర్వేషన్లు 6 శాతమే. ఇది ఎస్టీలకు లబ్ధి చేకూర్చినా.. మిగతావారు పోస్టులు కోల్పోయే అవకాశం ఉంది. అప్పిలెంట్లు ప్రిలిమ్స్ ప్రాథమిక ‘కీ’ లోని 15 ప్రశ్నలపై అభ్యంతరాలు తెలిపారు. అయినా వాటిని నిపుణుల కమిటీ పరిగణనలోకి తీసుకోలేదు. 6 ప్రశ్నలు (41, 66, 79, 112, 114, 119) పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని మెయిన్స్ వాయిదా వేయాలి. స్వతంత్ర నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి ‘కీ’ రూపొందించాలి..’ అని కోరారు. టీఎస్‌పీఎస్సీ తరఫు న్యాయవాది వాదిస్తూ.. ‘పిటిషనర్లు 8 మందిలో ఇద్దరు మెయిన్స్‌కు అర్హత సాధించారు. అయితే ‘కీ’పై ఒక్కరు మాత్రమే అభ్యంతరం తెలిపారు. అతను కూడా సరైన సమాధానమే ఇచ్చారు. ప్రశ్నలు ఎలా అడగాలి అనేది నియామక సంస్థ పరిధిలోని అంశం. రాజ్యాంగ బద్ధమైన సంస్థను ఇలానే ప్రశ్నలు అడగాలని ఎవరూ కోరలేరు. ‘కీ’ ఇలానే ఉండాలని కూడా నిర్ణయించలేరు. 6,175 అభ్యంతరాలను స్వీకరించాం. ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ నిర్ణయం మేరకే 2 ప్రశ్నలు తొలగించాం. మెయిన్స్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 90 శాతం మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. సాంకేతిక కారణాలతో దరఖాస్తులకు 2 రోజులు సమయం ఇచ్చాం. అప్పీళ్లలో మెరిట్ లేదు కొట్టివేయాలి..’ అని విజ్ఞప్తి చేశారు. ఇరుపక్షాల వాదనల అనంతరం ధర్మాసనం తీర్పు వెలువరించింది. ‘8 మంది అప్పిలెంట్లలో ఇద్దరు మాత్రమే ‘కీ’పై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 15 ప్రశ్నలకు అభ్యంతరాలు తెలుపగా, నిపుణుల కమిటీ వాటిని పరిశీలించింది. ఇలా 6,147 అభ్యంతరాలను పరిశీలించిన తర్వాతే తుది ‘కీ’ విడుదల చేసింది. ఏ ప్రశ్న సరైంది.. ఏది కాదో.. న్యాయస్థానాలు తేల్చలేవు. నిపుణుల కమిటీనే నిర్ణయం తీసుకోవాలి. నోటిఫికేషన్‌లోనే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చెప్పింది. అక్టోబర్‌లో మెయిన్స్ అని తెలిసినా పిటిషనర్లు ఆలస్యంగా కోర్టును ఆశ్రయించారు. రెండేళ్లలో రెండుసార్లు ప్రిలిమ్స్ రద్దయ్యింది. ఇటీవల జరిగింది మూడోది. ఇప్పుడు మెయిన్స్ కూడా వాయిదా వేస్తే అభ్యర్థుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంటుంది. గ్రూప్%-%1 ఒక ప్రహసనంలా మారుతుంది..’ అని ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది.

### నిరుద్యోగుల్లో నైరాశ్యం ఏర్పడుతోంది

మానవ తప్పిదం కారణంగా కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చు. తొలిసారి గ్రూప్%-%1 ప్రిలిమ్స్ 5 లక్షల మంది రాశారు. రెండుసార్లు రద్దు తర్వాత 3 లక్షలే రాశారు. అభ్యర్థుల్లో నిరాసక్తత పెరిగిపోతోంది. నిరుద్యోగుల్లో తీవ్ర నైరాశ్యం ఏర్పడుతోంది. కొందరు అత్మాహత్యాయత్నాలకు కూడా పాల్పడుతున్నారు. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకోవాలి. లక్షల మంది మనోభావాలను అర్థం చేసుకోవాలి. ఆరుగురి కోసం వేలాది మందిని అసహనానికి గురి చేయడం సరికాదు. మెయిన్స్ వాయిదా వేయడం సాధ్యం కాదు. 2011లో మాదిరిగా ఆదేశాలిస్తే.. ఇక టీఎస్‌పీఎస్సీ ఈ గ్రూప్%-%1 పరీక్ష ఎప్పటికి పూర్తి చేస్తుందో తెలియదు. రీ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తున్నప్పుడు ప్రిలిమ్స్ ఎలా రాశారు? పోస్టులను పెంచే, తగ్గించే అధికారం కమిషన్‌కు ఉంటుంది. రీ నోటిఫికేషన్‌తో వచ్చిన నష్టం ఏంటి? రద్దు చేసి అదేరోజు మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు కదా? **– జస్టిస్ షావిలి**

# ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్న తక్కువ ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకోవద్దు

### రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 7.5లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ అక్టోబర్ 18,:-( వార్త మిర్రర్) రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ధ్యేయమని ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన 7.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మిర్యాలగూడ, ఆలగడప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో దాన్యం సేకరణ జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 375కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఇప్పటివరకు 185 కేంద్రాలను ప్రారంభించామని, ఒకటి, రెండు రోజుల్లో తక్కినవి ప్రారంభిస్తామని తెలిపారు. గత సంవత్సరం వానకాలం ధాన్యం కొనుగోలుకు అక్టోబర్ 18న మొదటి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా ఈ సంవత్సరం అక్టోబర్ 5నే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ప్రత్యేకించి మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లో 74 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామానికి ఒక కొనుగోలు కేంద్రం చొప్పున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ధాన్యం పండించిన రైతులు ఎట్టి పరిస్థితులలో తక్కువ ధరకు ధాన్యాన్ని ఆమ్మాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ -ఏ కు క్వింటాలుకు రూ.2,320లు, సాధారణ రకానికి రూ.2,300లు పొందవచ్చని, అంతేగాక సన్నధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ పొందవచ్చని ఆయన పునరుద్ ఘాటించారు. రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా తీసుకురావాలని కోరారు. తేమ 17% కన్నా తక్కువగా ఉండాలని, మట్టి పెల్లలు, రాళ్లు ఒక శాతం దాటవద్దని, తాలు 3 శాతం దాటకూడదని, రంగు మారిన, మొలకెత్తిన 5 శాతం దాటకూడదని తెలిపారు ఒకవేళ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కన్నా మిల్లర్లు ఎక్కువ ధరకు దాన్యం కొంటె అక్కడ అమ్ముకున్నా ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే ధాన్యం విషయంలో రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన, లేదా సందేహాలను తలెత్తిన ప్రభుత్వ అధికారులను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు .దీని కోసం ప్రత్యేకంగా నల్గొండలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదని, దీపావళికి ధాన్యం వస్తుందని, అయిన తాము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందే ప్రారంభించి ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ వెల్లడించారు. సన్నధాన్యానికి, దొడ్డుధాన్యానికి వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు, మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళుతున్నదని ,రైతులు ఈ విషయాన్ని గమనించాలని, తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు వస్తున్న వార్తలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఐకెపి, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించిందని, ప్రభుత్వం, మిల్లర్లు, అధికారులు సమన్వయంతో ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నారని, తేమశాతం 17 కి మించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని, తాను ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నానని, ఎలాగైనా రైతులకు మేలు జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని, ఎక్కడైనా రైతులకు సమస్యలు వస్తే పరిష్కరించేందుకు మిర్యాలగూడ ఏరియాలో నాలుగు ప్రధాన రహదారులుంటే నలుగురు వ్యవసాయ అధికారులను ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడైనా సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరీష్ , డిసిఓ పత్యానాయక్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంఎఓ సైదానాయక్, రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, మాజీ సర్పంచ్ జి.నరేందర్, పిఎసిఎస్ చైర్మన్ వి.రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ బి.మధుబాబు, సంఘాల సిఇఓలున్నారు

# చాలెంజ్ చేస్తున్నా.. వస్తా పద



పోదాం పదా..డేట్, టైమ్ మీరే చెప్పండి. నేను కారు డ్రైవ్ చేస్తా. మీరు నేను పోదాం. లేదంటే నేను రేపు 9 గంటలకు మీ ఇంటికి వస్తా. ముందు మూసీ బాధితులను కలిసిన తర్వాత మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్ కట్ట మీదకు వెళ్లి నిర్వాసితులతో మాట్లాడుదాం. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇచ్చాం ’అంటూ సీఎం రేవంత్‌రెడ్డి గురువారం చేసిన సవాల్‌పై మాజీమంత్రి టి.హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు.‘మూసీ ఫ్రంట్ పేరిట రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ, పునరుజ్జీవం చేస్తామని ప్రజల మధ్య ప్రకటించిన సీఎం రేవంత్ అలా ఎవరు అన్నారంటూ మాట మారుస్తున్నాడు. మెగాస్టార్లు సూపర్‌స్టార్లను మించి నటిస్తున్నాడు. శత్రుదేశాల మీద దాడి చేసినట్టుగా పేదల ఇళ్లపై జరుగుతున్న కూల్చివేతలను ప్రశ్నిస్తే మల్లన్నసాగర్ నిర్వాసితుల గురించి మాట్లాడుతున్నాడు’అని చెప్పారు. తెలంగాణభవన్‌లో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నాయకులు పి.కార్తీక్‌రెడ్డి, దేవీప్రసాద్‌తో కలిసి హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు.

‘ఎన్నికల హామీలను విస్మరించి సీఎం పదవి స్థాయిని దిగజార్చేలా రేవంత్ మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌తోపాటు అనేక నగరాల మీదుగా అనేక నదులు ప్రవహిస్తున్నాయనే జ్ఞానం లేదు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు 4వేల ఇళ్లు ఇవ్వడంతోపాటు 2013 భూసేకరణ చట్టంలో పేర్కొన్న పరిహారం కంటే ఎక్కువే ఇచ్చాం. (పునరావాసకాలనీ ఫొటో చూపిస్తూ).. మూసీ తలంలో ఉన్న ఇళ్లు కూల్చి బాధితులకు పరిహారం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. డీపీఆర్, పర్యావరణ అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పేరిట ఇల్లు కూల్చే అధికారం లేదు. నదితలంలో ఉన్న నిర్వాసితులకు కూడా 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపచే యాలి.మూసీ రివర్‌ఫ్రంట్ పేరిట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో తయారు చేసిన వీడియోలు చూపుతూ రేవంత్ స్టంట్లు చేస్తున్నాడు. బీఆర్ఎస్ పాలనలో 31 ఎస్ టీపీలతో మూసీ పునరుజ్జీవంకు ప్రయత్నాలు చేశాం. కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను మూసీకి తరలించేలా వ్యాప్కోస్ సంస్థ డీపీఆర్ కూడా ఇచ్చింది. కానీ మల్లన్నసాగర్‌కు ప్లాన్ మార్చి కాంట్రాక్టర్లకు రూ.4వేలు లాభం చేసేలా రేవంత్ కుట్ర పన్నాడు. ఫార్మాసిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమిలో ఫోర్త్‌సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నాడు. ఫార్మాసిటీతో కాలుష్యా న్ని తగ్గించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు మూసీ పునరుజ్జీవం కూడా సాధ్యమవుతుంది. సబర్మతి నది తరహాలో గైడ్‌వాల్ నిర్మించి వరదలు నివారించొచ్చు.

## బాల్యవివాహం సామాజిక దురాచారం

న్యూఢిల్లీ: బాల్య వివాహం ఓ సామాజిక దురాచారమని, పర్సనల్ చట్టాలు, వాటిలోని సంప్రదాయాలు బాల్య వివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవని సుప్రీంకోర్టు పేర్కొంది. మైనర్‌గా ఉన్నప్పుడే వివాహం చేయటం వల్ల తనకు నచ్చిన జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం సదరు వ్యక్తులు కోల్పోతారని గుర్తు చేసింది. బాల్య వివాహ నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ‘సేవ’ అనే స్వచ్ఛందసంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్ధివాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపి 141 పేజీల తీర్పును వెలువరించింది.బాల్య వివాహాల నిరోధానికి తొమ్మిది శీర్షికల కింద పలు మార్గదర్శకాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, సంబంధిత ప్రభుత్వ సంస్థలకు ఈ తీర్పులో సుప్రీంకోర్టు జారీ చేసింది. బాల్య వివాహ నిరోధక చట్టం అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కొందరు అధికారులను నియమించాలని, వారికి ఇతర బాధ్యతలేవీ అప్పగించకూడదని ఈ మార్గదర్శకాల్లో సుప్రీంకోర్టు తెలిపింది. చట్టం అమలు తీరుపై మూడునెలలకోమారు సర్వే నిర్వహించాలని నిర్దేశించింది.జిల్లా స్థాయిలో బాల్యవివాహాలను నిరోధించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తీసుకోవాలని పేర్కొంది. అంతేగాక, ఒక ప్రత్యేక పోలీసు విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాల్యవివాహ ఘటనలపై న్యాయమూర్తులు కూడా సుమోటోగా తీసుకొని ఆదేశాలు జారీ చేయాలని తెలిపింది.

## బందీలను వదిలేస్తే రేపే యుద్ధ విరమణ

రేపే యుద్ధం ముగుస్తుందని ఆయన శుక్రవారం పేర్కొన్నారు. ‘యాహ్యా సిన్వర్ మరణించాడు. రఫాలో ధైర్యవంతులైన ఇజ్రాయెల్ సైనికులు ఆయనను చంపేశారు. అయితే, ఇది గాజాలో యుద్ధానికి ముగింపు మాత్రం కాదు. యుద్ధం ముగిసే ప్రక్రియకు ఆరంభం మాత్రమే. హమాస్ ఆయుధాలను, బందీలను విడిచిపెడితే రేపే యుద్ధం ముగుస్తుంది. గాజా ప్రజలకు ఇది నా స్పష్టమైన సందేశం’ అని నెతన్యాహూ పేర్కొన్నారు. ప్రస్తుతం హమాస్ వద్ద ఇజ్రాయెల్ సహా 23 దేశాలకు చెందిన 101 మంది పౌరులు బందీలుగా ఉన్నారని నెతన్యాహూ తెలిపారు. బందీలను తిరిగి తీసుకురావడానికి ఇజ్రాయెల్ కట్టుబడి ఉందని, బందీలను అప్పగించిన వారి రక్షణకు తమది భరోసా అని పేర్కొన్నారు. యాహ్యా సిన్వర్ మరణించిన విషయాన్ని హమాస్ శుక్రవారం ధ్రువీకరించింది. సిన్వర్ వీరోచిత అమరుడని, ఆయుధాన్ని వదలకుండా సైన్యాన్ని ముందుండి నడిపించారని హమాస్ ప్రతినిధి ఖలిల్ అల్ హయ్య ప్రకటించారు.

## వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి ఖుష్బూ!

న్యూఢిల్లీ: వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో తమ పార్టీ తరఫున సినీనటి ఖుష్బూ సుందర్‌ను బరిలోకి దింపాలని బీజేపీ అధిష్టానం యోచిస్తోందని తెలుస్తోంది. పార్టీ తరఫున పోటీలో నిలిపే అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో ఖుష్బూ పేరును సైతం చేర్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీకి ఖుష్బూ అయితేనే గట్టిపోటీ ఇవ్వగలరనే భావన వ్యక్తమవుతోంది. దవయనాడ్‌లో వచ్చే నెల 13న పోలింగ్ జరగనుంది. పార్టీ సీనియర్లయిన ఎంటీ రమేశ్, శోభా సురేంద్రన్, ఏపీ అబ్దుల్లా కుట్టి, షాన్ జార్జ్ పేర్లను బీజేపీ తీవ్రంగా పరిశీలిస్తోంది. ఈ కసరత్తు కొలిక్కి వస్తున్న వేళ ఖుష్బూ పేరు తెరపైకి వచ్చింది. నిజానికి ఖుష్బూ 2010లో డీఎంకేలో చేరి, అనంతరం 2014లో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేశారు. అనంతరం 2021లో కాంగ్రెస్‌ను వీడి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. ఆమె ప్రస్తుతం బీజేపీ తమిళనాడు యూనిట్‌లో భాగంగా ఉన్నారు. తమిళనాడు నేపథ్యం ఉన్న ఆమెను వయనాడ్‌లో పోటీకి నిలిపే విషయమై బీజేపీ అగ్ర నాయకత్వం రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను సేకరిస్తోంది. రాష్ట్ర శాఖ తెలిపే అభిప్రాయం మేరకు అభ్యర్థిత్వంపై పార్టీ తుది నిర్ణయం తీసుకోనుంది. ఒకట్రెండు రోజుల్లోనే పార్టీ అభ్యర్థిని ప్రకటించనుంది.

# మిర్యాలగూడ సబ్ డివిజన్ లో 51 సన్నరకం, 23 దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా 2 చెక్ పోస్టుల ఏర్పాటు**

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**




మిర్యాలగూడ అక్టోబర్ 18:-( వార్త మిర్రర్)రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరులకు సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 74 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 34 పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు కాగా 41 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తొలిసారిగా సన్న రకం దాన్యం కొనుగోలు చేసేందుకు 51 కేంద్రాలను, సాధారణ రకం (దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా 23 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తొందరపడి తమ ధాన్యాన్ని విక్రయించరాదని, ధాన్యానికి మంచి ధర తోనే విక్రయించాలన్నారు.( గ్రేడ్ ఏ రకం,) సన్నధాన్యానికి కింటాలుకు 2,320 రూపాయలతో పాటు ప్రోత్సాహకంగా క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్మకానికి తెచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మంచి ధర లభించిన చోట విక్రయించుకోవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన కేంద్రం నుండి 24 గంటల్లోగా ధాన్యాన్ని లారీలలో కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పిఎసిఎస్ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మిన అనంతరం రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ తదితర ధ్రువీకరణ పత్రాలను కేంద్రాలలో సమర్పించి త్వరితగతిన డబ్బును పొందాలన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ లో ప్రస్తుతం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం రావడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల, ఇతర జిల్లాల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు, రైస్ మిల్లులకు రాకుండా వాడపల్లి నాగార్జునసాగర్ విజయపురి నార్త్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

# కార్పొరేట్ శక్తులకు ప్రజల సొమ్ము దోచిపెడుతున్న మోడీ సర్కార్

**సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి**



మిర్యాలగూడ అక్టోబర్ 18:-( వార్త మిర్రర్) సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి విమర్శించారు మిర్యాలగూడ మండల కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకు తెచ్చి జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక, చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు కల్పించాలని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించ కుండా యువతను, గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్న ప్రస్తుతం తన పద్ధతి మార్చుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, సీనియర్ నాయకులుపి.రామూర్తి, నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేష్, ఉన్నం వెంకటేశ్వర్లు, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవిందరెడ్డి, కన్నెకంటి రామకృష్ణ, చౌగాని వెంకన్న, వేణుధర్ రెడ్డి, చానగని సైదమ్మ, బాబు, నాగేశ్వర్రావు, మంగ, నాగరాజు, నాగయ్యలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు అండగా ఉంటాము

**వినియోగదారులకు న్యాయం చేస్తాము**

**దళారీ వ్యవస్థ ను అరికడతాము**

**గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్**

**చిలుక మధు సూదన్ రెడ్డి**



ఎల్బీనగర్ 18 అక్టోబర్ ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ ని పాలక వర్గం సభ్యులు శుక్రవారం మార్కెట్ మొత్తం తిరిగి రైతులు, వర్త కులు, హెూల్ సేల్ వ్యాపారులు, వినియోగదారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, హమలిలు, మార్కెట్ ఉద్యోగులు కలిసి పాలకవర్గాన్ని సన్మానించారు.అదేవిధంగా మార్కెట్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు చిలుక నరసింహారెడ్డి యూనియన్ బిల్డింగ్ లో సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూరైతుల శ్రేయస్సు మాకు ముఖ్య ఉద్దేశమని, వారికి గిట్టుబాటు ధర ఇచ్చేలా చూస్తామని, వారికి సౌకర్యాలు కల్పిస్తామని, వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.మార్కెట్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకు కోవాలని, దళారీ వ్యవస్థను అరికట్టేలా చూడాలని ..వచ్చిన రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ సమస్యల పరిష్కారానికి రైతులు, వర్తకులు, వినియోగదారులు, అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహ, గణేష్ నాయక్, %ొ%నరసింహ,,నవరాజ్, %ొ%గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, వెంకట్ గుప్తా, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, ఎన్టీఆర్ నగర్ మార్కెట్ కార్యదర్శి ఎండీ, వహీద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఓయూ వీసీ గా కుమార్ కుమార్ నియామకాన్ని తాము**

**స్వాగతిస్తున్నాం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ**



సికింద్రాబాద్,వార్త మిర్రర్ అక్టోబర్ 18..... 107 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్.ఎం.కుమార్ ను నియమించడాన్ని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ( ఎమ్మెస్ ఎఫ్)పక్షాన స్వాగతిస్తున్నామని ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ పేర్కొన్నారు.పరిపాలన అనుభవం,సీనియారిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అకడమిక్ పరంగా అన్ని అర్హతలు కలిగి ఉన్న డైనమిక్ ప్రొఫెసర్.నూతన వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ కు శుభాకాంక్షలన్నారు.



# కెసిఆర్ సంకల్పానికి 10 ఏళ్లు ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతున్న యాదాద్రి

**- తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి హెూదాలో 2014 అక్టోబర్ 17న సంకల్పాన్ని కెసిఆర్ వెల్లడించారు**

**- యాదాద్రి ఆలయం పై జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కథనం**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగిన యాదగిరిగుట్ట క్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో గత బిఆర్ఎస్ సర్కార్ వందల కోట్లతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి యాదాద్రిగా మార్చేసింది తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధికెక్కిన ఈ పుణ్యక్షేత్రం భక్తుల తాకిడి కూడా పెరిగింది అద్భుత కళాఖండంగా రూపుదిద్దుకున్న ఆలయాన్ని వీక్షించేందుకు ఎక్కడెక్కడ నుంచో భక్తులు విచ్చేస్తున్నారు స్వయంభు క్షేత్రాన్ని అద్భుత శిల్పకళ సౌందర్యంతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం నేటితో పదేళ్లు నిండాయి అని అన్నారు దేశంలో మరెక్కడా లేని విధంగా ఆధ్యాత్మిక పర్యటక ఆలయ నగరిగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం రూపుదిద్దుతుంది అన్నారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి హెూదాలో 2014 అక్టోబర్ 15 సంకల్పాన్ని కెసిఆర్ వెల్లడించారని అదేవిధంగా యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



# ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18

ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ప్రభుత్వ భూములను జగిత్యాల కలెక్టర్ ఆర్డీఓతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూధన్, రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోకిరిల చేతిలో గాయపడ్డ ఆర్టీసీ డ్రైవర్ నేతికార్ శ్రీనివాస్ ని పరామర్శించిన

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ హయత్ నగర్**




వార్త మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ కుంట్లూరు

ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ నేతికార్ శ్రీనివాస్ పై గత మూడు రోజుల క్రితం మద్యం మత్తులో ఉన్న పోకిరిలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ నేతికార్ శ్రీనివాస్ ని తన నివాసంలో పరామర్శించిన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, దాడి వివరాలను నిందితులపై పెట్టిన కేసుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, నేతికార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టిసి డ్రైవర్ కండక్టర్లపై దాడులు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన శిక్షలు విధించాలని తెలిపారు




# నూతన స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీగా ఎన్నికైన డి విమల

మిర్యాలగూడ, అక్టోబర్:-18 (వార్త మిర్రర్)నల్గొండ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యదర్శిగా నాగార్జునసాగర్ పాఠశాలలో పీడీగా విధులను నిర్వహిస్తున్న డి విమలను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి బి, బిక్షపతి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించిన జి వాసుదేవరావు తన రెండు సంవత్సరాల పదవీకాలం నేటితో ముయటంతో నూతన కార్యదర్శిగా నేడు విమల బాధ్యతలు చేపట్టారు. నల్లగొండ జిల్లా హాలియాలో ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల సందర్భంగా నూతనంగా ఎంపికైన విమలను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేసిన మిర్యాలగూడ డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,బి వెంకటరత్నం, కే రవీందర్, యుగంధర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పి సైదులు, తదితరులు పాల్గొన్నారు



# రాయికల్ లో కోమురం భీమ్ వర్ధంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్రం రవీందర్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం మాట్లాడుతు కొమురం భీమ్, తెలంగాణ విముక్తి కోసం నైజాం కు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు. ఆయన ఆదిలాబాద్ అడవులలో, గోండు కుటుంబంలో జన్మించారు. గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ- సోంబాయి దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901 సంవత్సరంలో జన్మించారు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్ కు వలస వెళ్లింది. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారు. ఇతను అడవిని జీవన ఉపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను అనగా న్యాయస్థానాలు, చట్టాలకు వ్యతిరేకంగా, అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారని, ఆయన పోరాట స్ఫూర్తిని యువతరం ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణానికి తోడ్పడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్, నాగేందర్, అభిలాష్, సతీష్, వినోద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించిన రాధిక గుప్తా

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్, అక్టోబర్18:చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యార్థులను భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్త సూచించారు.శుక్రవారం జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాలు -2024 పోస్టర్ ను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త తన కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో శాస్త్ర ప్రచారం,శాస్త్ర ధృకథం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి ఎంతో కృషి చేస్తున్న ఏకైక సంస్థ జనవిజ్ఞాన వేదిక అని పేర్కొన్నారు.మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారి మాట్లాడుతూ బాల్యదశ నుంచే విద్యార్థుల్లో మూఢ నమ్మకాలను తొలగించి,సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్టులు,విద్యార్థి దశలో ఎంతో ఉపయోగకరమని అన్నారు.జన విజ్ఞాన వేదిక పూర్వ రాష్ట్ర అధ్యక్షులు,ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నవంబర్ 7న,మండలస్థాయిలో నవంబర్ 21న,జిల్లాస్థాయిలో నవంబర్ 28న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 14,15,16 తేదీల్లో అదిలాబాదులో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్ని పాఠశాలల్లోని 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా నాయకులు జెన్నీ,రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని 12 ఉన్నత పాఠశాలలతో పాటు మోడల్, కస్తూరి భా గాంధీ, గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పత్రాలను పీఆర్టీయు టీఎస్ ప్రతినిధులు అందజేశారు. రెండు రోజుల్లో మండలంలోని ఉపాధ్యాయులకు అందజేశామని తెలిపారు.శుక్రవారం రోజున అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాల లో ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శులు గాజంగి రాజేశం, తాటిపెల్లి వేణు గోపాల్, లక్కడి రాజారెడ్డి, రాజమమ్మద్, జిల్లా ఉపాధ్యకులు గుర్రం శ్రీనివాస్, మండల కార్యదర్శి చెట్పల్లి బాపురావు, ఊసకోల రాములు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన "ద్యాప నిఖిల్ రెడ్డి"

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలలో కంఠం చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.తక్షణమే కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000, కాంగ్రెస్ యువ నాయకుడుకంఠం శ్రీశైలం రూ" 3000, మొత్తంగా రూ"8000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు టౌన్ అధ్యక్షుడు అరిఫ్,మాజీ వార్డు సభ్యులు రవి వాల్మీకి, నాయకులు దయాకర్, ఆదినారాయణ, కంఠం రాములు, అశోక్,అభిషేక్, ఖాజా, తేజ,తిరుపతయ్య కాంగ్రెస్ నాయ కులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోండి.

కల్వకుర్తి అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ పట్టణంలో కల్వకుర్తి కుర్మిద్ద రోడ్డు సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనకాల సర్వే నెంబర్ 746 ఈ /1 సర్వే నెంబర్లు అక్రమ వెంచర్ చేసిన టిఆర్ఎస్ నాయకుడు అధికారుల అండ దండలతో వెంచర్ చేసిన నాయకుల పై పలుమార్లు కల్వకుర్తి మున్సిపాలిటీ పాత కమిషనర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది 746 ఈ /1 సర్వే %ూ% నెంబర్లు రాళ్లు తొలగిస్తున్నారు.మళ్లీ అధికారుల కనుసైగలతో రాళ్లు పాతాడం జరుగుతుంది. ఇందులో అక్రమ వెంచర్ పై అధికార పార్టీ కనుసైకుల్లో నడుస్తుంది ఇట్టి విషయంపై కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.ఇంత నిర్లక్ష్యం వ్యవరిస్తున్నారు ప్లాట్లు ఉన్న పేద ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరదాకు సైదులు యాదవ్ పరుష, పాకుల శేఖర్, సుభాన్ ఖాదర్, జగన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## స్వచ్ఛ భారత్ లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.

**- మున్సిపల్ చైర్మన్.. ఎడ్మ సత్యం**

**- స్వామివివేకానంద సేవా బృందం ఆధ్యక్షుడు..శివ కుమార్**

కల్వకుర్తి అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ ( మై భారత్ ) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక కల్వకుర్తి సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరం పరిసరాలు శుభ్రం చేసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త పై అవగాహన పెంచుకోవాలి అని ముఖ్యంగా కల్వకుర్తి పట్టణం స్వచ్ఛ్ భారత్ లో పరిశుభ్రత లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛత లో ప్రజలను అవగాహన పరుస్తున్నాము అని తెలిపారు. అదే విధంగా సేవ బృందం ఆధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలి అని కోరారు . అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ (డైరీ,టోపీలు,పెన్నుల) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు,పాఠశాల ప్రధానాచార్యులు రాజు,సేవా బృందం సభ్యులు హర్షిత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ముసుగులో మూగజీవాలు ఇసుక అక్రమ రవాణా.

**డీసీఎం వాహనం. %ూ 12జ్ 4046**

**కార్ 16 జూ% 3656 నెంబర్ గల వాహనాలు సీజ్**

**22 మూగజీవాలు గోశాలకు తరలింపు.**

**అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న ఐదు గురి పై కేసు నమోదు**

**అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవు**

**నిఘా నీడలో ములుగు జిల్లా**

**సీసీ కెమెరాల ద్వారా ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్న జిల్లా ఎస్పీ శబరీష్**

**ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్**





ఏటూరు నాగారం, అక్టోబర్ 18,వార్త మిర్రర్, మీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాలను అక్రమంగా తరలిస్తున్న ఐదు గురి పై కేసు నమోదు చేసి డీసీఎం. కారు సీజ్ చేయడం జరిగింది. ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ వివరాలు వెల్లడించారు. తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా వస్తుండడం దాని వెనకాల డీసీఎం వాహనం అతివేగంగా ఒకదాని వెనుక ఒకటి రావడంతో వాహనాలను ఆపి తనిఖీ చేయగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న ఐదు గురు ఇందులో ప్రధాన వ్యక్తి 1.కన్నబోయిన శీను తండ్రి కొమరయ్య %ఖుస్త్రవ% 35 సంవత్సరాలు కులం యాదవ్. వృత్తి ఫ్రైమ్ 9 రిపోర్టర్. సెల్ షాప్ నిర్వహణ చేస్తూ గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడుతూన్నాడు. వాహనాలలో రాత్రిపూట.మూగ జీవాలను తరలిస్తున్న క్రమంలో తన కారును ఎస్కార్ట్ వాహనంగా ముందు వెళ్తూ వాహనాలు దాటిస్తూన్నారు.72. ఆత్కూరి రవీందర్ తండ్రి చిన్ని. %ఖుస్త్రవ% 29. సంవత్సరాలు. కులం ఎస్సీ మాదిగ. వృత్తి డ్రైవర్ గ్రామము.కమలాపురం మంగపేట మండలం. 3. జైస్లావత్ కుమార్ తండ్రి వస్త్రమ్ %ఖుస్త్రవ% 24 సంవత్సరాలు కులం లంబాడ. వృత్తి డ్రైవింగ్. గ్రామము దొడ్ల కొత్తూరు ఏటూర్ నాగారం4. కొడాలి కృష్ణ తండ్రి సారయ్య 34 సంవత్సరాలు. కులం ఎస్సీ మాదిగ. గ్రామం7 జంగాలపల్లి. ములుగు. వృత్తి కూలి 5. ఉచిత శ్రీను తండ్రి కొమరయ్య. 22 సంవత్సరాలు కులం యాదవ్. వృత్తి డిగ్రీ విద్యార్థి పైన పేర్కొన్న వ్యక్తులు ముందు ఎస్కార్ట్ వాహనం నెంబర్ 16జూ% 3656 గలకారులో వెనుక డీసీఎం వాహనం %ూ 12ఋ% 4046 గల వాహనంలో 22 మూగజీవాలనుఅక్రమ%శీ%గా తరలిస్తున్న విరి పై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవులిఅక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు. ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మూగజీవాలు ఇసుక అక్రమ రవాణా అసాంఘిక కార్యక్రమాలపై నిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగింది వాహనాల తనిఖీలు చేపడుతున్నామన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలతొ పాటు ఏటూర్ నాగారం మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ శబరీష్ నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.చీకటి మాటున రాత్రులు కొంతమంది వ్యక్తులు అక్రమ సంపాదనకు అలవాటు పడి యూనిఫామ్ ధరించి ఇసుక లారీల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రిపూట సంచరిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే తమకు తెలియదని అపోహాలో ఉన్నారని సీసీ కెమెరాలు నిఘా నేత్రాల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. జల్సాలకు అక్రమ సంపాదనకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీలో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్

**రహదారులపై ఇసుక లారీలను నిలిపితే కేసులు నమోదు చేయండిలి**

**గంజాయి రవాణా,గుడుంబా తయారీ ని పూర్తి స్తాయిలో అడ్డుకట్ట వేయాలి**

**మావోయిస్టుల కదలికలపై మరింతగా నిఘా పెంచాలి**

**ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి వారికీ కనీస సౌకర్యాలను కల్పించాలి**

**జిల్లా ఎస్పి డా. శబరిష్ ఐపిఎస్**




వెంకటాపురం, అక్టోబర్ 18, వార్త మిర్రర్, ఈ రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా. శబరిష్ ఐ పి ఎస్ గారు తనిఖీ చేసారు. స్టేషన్ రిసెప్షన్ లో గల రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని ని సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని తనిఖీ చేసారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ :- వెంకటాపురం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు చతిస్గడ్ తో అంతర్రాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున గంజాయి రవాణా పై ఎక్కువగా దృష్టి సారించాలని ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రత కై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని లేదా వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమశిక్షనతో ఉద్యోగం చేయాలనీ విధులలో నిర్లక్ష్యం వాయిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటాపురం కుమార్ వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు శిక్షణ (ప్రొబేషనరీ) ఎస్ఐ అంజినేయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లించాలి


**ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూ ఉన్న గురుకులాలు సమస్యలు విస్మరించడం సరికాదు**

**తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోని సమస్య పరిష్కారం చేయాలి**

**ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ డిమాండ్**




దేవరకొండ అక్టోబర్ 18 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వెంకటేష్ దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తలు సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ప్రారంభమవుతున్న విద్యాసంస్థలలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలును యాజమానులు తాళ్లం తీయడం లేదు. గత 12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని అద్దె చెల్లించకపోవడంతో తాము చేసేది ఎమిలేక మూసివేస్తున్నామని ప్రకటిస్తున్నారు. విద్యాసంస్థకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్స్ అంతా బయటే ఉన్నారని అధికారులు మాట్లడుతున్న తాళ్లలు తీయడం లేదని ,తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు యాజమాన్యాలు తాళాలు వేశారు. సుమారు 9 నెలలుగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ భవనాల యజమానులు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టళ్లకు తాళాలు వేశారు. దీంతో దసరా సెలవుల అనంతరం పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తుంగతుర్తి, బెల్లంపల్లి, తాండూరు, వరంగల్, భూపాలపల్లి, హుజూర్‌నగర్,తొర్రూర్, భువనగిరిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లకు భవన యజమానులు తాళాలు వేశారు.ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే ఉన్న గురుకులాలు సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో తాళాలు వేయడం తో మరింత సమస్యలు తీవ్రతరం అవుతాయని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ నాయకులు నేర్లపల్లి జై చరణ్ ,జల్లెల ఇద్ధిరాములు, పోట్ల రాకేష్,మంజుల, నేనావత్ సరస్వతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.



## గోలి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన..సూర్య ప్రకాష్ రావు

కల్వకుర్తి అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో పరిణయం మినీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సుమలత గార్ల పెళ్లిరోజు సందర్భంగా శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు గోలి శ్రీనివాసరెడ్డి ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపి ఆదుకున్న ఆపద్బాంధవుడు అని కొనియాడాడు.ఇలాంటి మంచి మనసున్న నాయకులు ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూన స్కైలాబ్ మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య,మాజి ఎంపిటిసి సంతోష మల్లేష్ మిల్క్ సెంటర్ అధ్యక్షుడు శ్రీశైలం గోకమల్ల రాజు లింగమయ్య అలియాస్ చంటి కిషోర్ విజయ్ శ్రీశైలం మల్లేష్ చంద్రయ్య రాజు ముత్యాల నరేష్ రమేష్ విష్ణు తిరుపతి నరేష్ ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామం గిరిజన తండాకు దాదాపు ఒక కిలోమీటర్ మేరకు రోడ్డు నిర్మాణానికై 68 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లల అంజిత్, మాజీ సర్పంచ్ ఓరుగంటి మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ రమేష్ నాయక్, కడ రాజేందర్, పాల్య గంగాధర్, జాటోత్ బలరాం, జాటోత్ బాబురావు, ధరావత్ ప్రభాకర్, సుధాకర్, కృష్ణ చారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## రోడ్డు మరమ్మత్తు పనులు చేపడుతున్న ఏటూర్ నాగారం పోలీసులు

ఏటూరు నాగారం, అక్టోబర్ 18 వార్త మిర్రర్,మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నుండి ఐటిడిఏ కార్యాలయం మూల మలుపుల వరకు జాతీయ ప్రధాన రహదారి అధ్వానంగా గుంతల మయంగా మారడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో. అద్వానంగా గుంతల అమాయమైన రోడ్డు మరమ్మత్తు పనులు కంకరతో గుంతలు పూడ్చివేసి ఏటూర్ నాగారం పోలీసులు మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమద రహిత జిల్లాగా ఉంచడం కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికీ చాలాసార్లు రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఇట్టి గుంతలను పూడ్చుడం జరిగింది పోలీసు వారి సేవలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరి కోతలే మొదలు కాలేదు ధాన్యం లోడుతో ట్రాక్టర్లు రైస్ మిల్లుల ముందు బారులు తీరాయి అన్నది అసత్యం



మిర్యాలగూడ అక్టోబర్ 18:-( వార్త మిర్రర్) రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరించడం లేదనీ, నిరాకరిస్తున్నారని ఒక పత్రికలో వచ్చిన వార్తను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఖండించారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డ్ నందు నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ వరికోతలు ప్రారంభం కాలేదని, రైతులు ధాన్యం అమ్మేందుకు ట్రాక్టర్లలో ధాన్యంతో ఎదురు చూస్తున్నారని అసత్య ప్రచారం చేయడం వల్ల రైతుల్లో అపోహలు, అనుమానాలు పెరుగుతాయని అలా రాయొద్దని ఆయన కోరారు. ఇంకా 10 రోజులకు గాని ధాన్యం మిల్లులకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎవ్వరూ కూడా అసత్య ప్రచారాలు నమ్మవద్దని అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే నిబంధనలు ప్రకారం నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రతీ రైతు మద్దతు ధర పొందవచ్చు అని అన్నారు. అలాగే సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తామ న్నారు. కేవలం ప్రభుత్వ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి రైతుకు బోనస్ లభిస్తుందని ఆయన అన్నారు. రైస్ మిల్లులో ధాన్యం రైతులు అమ్మితే బోనస్ వర్తించదని ప్రతిఒక్క రైతుకు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ నా బ్రదర్స్ పాల్గొన్నారు.



## కీసరగుట్టలో మహిళ అఘోరీ ప్రత్యేక పూజలు

కీసర కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 18:మేడ్చల్-మల్కాజిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసరగుట్ట లోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మహిళా అఘోరి ప్రత్యక్షమయ్యారు.శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామికి స్వయంగా తన చేతులతో భస్మాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆ మహిళా అఘోరి కొండపైన వెలిసిన స్పృశిస్తూ ఆనంద పరవశంలో ఒంటి కాలిపై నిలబడి ఆ దేవదేవుని ధ్యానించారు.



## ప్రమాదకరంగా డిండి-తవక్లాపూర్ రహదారి

డిండి అక్టోబర్ 18 వార్త మిర్రర్ :

ప్రమాదంతెలిసిన పట్టించుకోని అధికారులు డిండి-తవక్లాపూర్ రహదారి గుంతల మాయంగా మారిన రోడ్డు.చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు గుంతలు పడి అత్యంత ప్రమాదకరంగా మారిన మార్గాల్లో ప్రయాణ కుల ఒళ్లు హూనమవుతోంది. ఏమాత్రం ఆదరమరిచినా గోతుల్లో పడి గాయాల పాలవుతు న్నారు. నరకానికి నకళ్లులా మారిన ఈ పల్లెదారుల అభివృద్ధిని విస్మరిం చారు. కొన్ని చోట్ల అభివృద్ధి పేరిట పనులు చేపట్టి కంకర పరిచి సమస్యను మరింత తీవ్రతరం చేశారు. చిన్నపాటి వర్షం పడితేనే గుంతలో నీరు నిండి వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిసిన కూడా ఉన్నత అధికారులు స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు వాపోతున్నారు.గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డును ఉన్నత అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం అని వాహనదారులు అంటున్నారు. గుంతలు గుంతలుగా పడి ఎన్ని రోజులు గడుస్తున్నప్పటికీ కూడా అధికారులు పట్టించుకోవడం ఎంతవరకు సమంజసం. ఏదైనా ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారారా అని అనేది ఆసక్తికరంగా మారింది.

# చందంపేట మండలంలో ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

## ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం



చందంపేట అక్టోబర్ 18 వార్త మిర్రర్ :చందంపేట మండలంలో 28 గ్రామపంచాయతీల లో ఏ గ్రామ పంచాయతీలో కూడా గ్రామ సభలు పెట్టకుండా ఇందిరమ్మ కమిటీలు వేశారని మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు జరుపుల లోక్యానాయక్ అన్నారు. శుక్రవారం నాడు నల్గొండ జిల్లా కలెక్టర్ ను కలిసి చందంపేట మండలంలో ఏకపక్షంగా సాగిన ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన మండల బీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా అధ్యక్షులు లోక్యా నాయక్ మాట్లాడుతూ మండలంలోని మొత్తంగా ఉన్న 28 గ్రామపంచాయతీలో ఎటువంటి గ్రామసభలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ సెక్రటరీలకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ జీవో ప్రకారం కమిటీలోని సభ్యులను మండల ఎంపీడీవో నామినేట్ చేయాల్సి ఉంటుంది. ఈ కమిటీలోని జీవో ప్రకారం గ్రామ అభివృద్ధి కోరే వ్యక్తులను నియమించాల్సి ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ సభ్యులు ఏర్పాటు చేశారని వారు మండిపడ్డారు. అంతేకాకుండా ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోనే కమిటీలను వేశారని చట్ట విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను మాత్రమే కమిటీలో సభ్యులుగా నియమించారని వారన్నారు. ఈ విషయమై మండల ఎంపీడీవో కి ఫిర్యాదు చేసిన వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఎమ్మెల్యే ఎలా చెబితే అలా చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఏకపక్షంగా సాగిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీటీసీ బాలవర్ధిరాజు బీఆర్ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ మండల నాయకులు కాట్రావత్ హరి లాల్ గోపాల్ తదితరులు ఉన్నారు.

# బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ముట్టడి అడ్డుకున్న పోలీసులు.

## ఓయూలో జక్కని సంజయ్ కుమార్ అరెస్టు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 18..... విద్యా వ్యవస్థను నాశనం చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా కనిపిస్తుందని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓయూలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను నాశనం చేయడం, పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ 7600 కోట్లు బకాయిలు పెట్టీ విద్యావ్యవస్థను కుంటుపడడానికి ఉద్దేశపూర్వకంగా పనిచేస్తున్నారన్నారు. గత సంవత్సర కాలంగా గురుకులాలకు ఫుడ్ ప్రవిషన్ బిల్లులు ఇవ్వకుండా గురుకులాలకు తాళాలు వేసే పరిస్థితి ఎదురవుతుందని ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ పిలుపునివ్వడం జరిగిందన్నారు. దానికోసం ఓయూ నుంచి బయలుదేరిన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే విద్య వ్యవస్థను కుంటూ పడిస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తాము శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లాల నుంచి వస్తున్న నాయకులను అడ్డుకొని అరెస్టు చేశారని, వారితో పాటు తమని కూడా అరెస్టు చేశారని ఇది హేయమైన చర్య అన్నారు. కనీసం విద్య శాఖకు మంత్రిని నియమించకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న క్రమంలో విద్యార్థులకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గతంలో బాసర, నిజం కాలేజి, నల్గొండలో వసతి గృహాల విద్యార్థినులు నీటి కోసం, కనీస వసతులు కల్పించడం కోసం రాత్రి పగలు నిరసన చేసిన దుస్థితి నెలకొందని, గురుకుల పాఠశాలలకు అద్దె చెల్లించక పాఠశాలలకు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొందని, చివరకు విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.7600 కోట్లు ఉన్న కారణంగా డిగ్రీ, పిజి, వృత్తివిధ్య కళాశాలలు అప్పులు తెచ్చి నడుపుతున్న పరిస్థితులలో వారు ఇక కళాశాలలు నడపలేక చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 4 రోజులు బంద్ పాటించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు సిగ్గుచేటన్నారు.గత సంవత్సర కాలంగా విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్ బకాయిలు సైతం విడుదల చేయలేదని, స్కాలర్షిప్ తో విద్య కొనసాగించే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత 5రోజులుగా ఫీజు బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని, బీసీ సంక్షేమ శాఖ స్పష్టమైన హామీ ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలను బెదిరింపులకు గురి చేసిందని ఈ రోజు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి జిల్లాల నుంచి వస్తున్న నాయకులను అడుగడునా అడ్డుకుంటున్నరని ఎన్ని నిర్బంధాలు చేసిన విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నాయకులు చెరల వంశీ నేత, రేవెల్లి అజయ్, పంజల రేవంత్ గౌడ్, అనిల్ యాదవ్, కముని రాజు, దేవునూరి సంపత్ తదితరులను అరెస్టు చేశారు.



## మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు చిత్తశుద్ధితో పనిచేస్తూ, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని నెన్నెల మండల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మంజూరైన మెడికల్ షాప్, అగ్రికల్చర్ ఇంప్లిమెంటేషన్ షాపులను ప్రారంభించారు. నెన్నల మండలంలోని ఘనాపూర్ గ్రామపంచాయతీలోని యుపిఎస్ పాఠశాలకు ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేశారు. నెన్నల మండలం చిత్తాపూర్ గ్రామపంచాయతీలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నెన్నల మండలం అవుడం గ్రామ పంచాయతీలో నాలుగు లక్షల ఎస్డిఎఫ్ నిధులతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ద్వేయం రైతు లకు భరోసా గా పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

మిర్యాలగూడ అక్టోబర్ 18:- (వార్త మిర్రర్) జిల్లాలో తప్పని సరిగా ప్రత్తి కొనుగోలు కేంద్రాలను 19 జిన్నింగ్ మిల్లుల్లో ప్రారంభిస్తామని అపోహలు సృష్టించవద్దని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఒక పత్రికలో ఉత్తుత్తి ప్రత్తి కొనుగోలు గురించి వచ్చిన వార్తను ఆయన దృష్టికి తీసుకు పోగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రైతుకు భరోసా కల్పించేందుకు జిల్లా కేంద్రంలో ప్రారంభించాన్నారు. జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులున్నాయి. వాటిలో 19 మిల్లులకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకుఅనుకూలంగా ఉన్నాయని గుర్తించామని ఆయన వివరించారు. త్వరలోనే ఆయా మిల్లుల వద్దనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా వరికోతలు ప్రారంభం కాలేదని, ఇప్పుడప్పుడే అవుతున్న తరుణంలో మిల్లుల వద్ద ధాన్యం మిల్లర్లు నిరాకరిస్తున్నారని వార్త రావడం రైతులకు మిల్లర్లకు ఇబ్బంధీ కరమన్నారు.



## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### - విద్యాశాఖ మంత్రిని నియమించాలి

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఐక్య విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఫ్ఐఎస్, ఏఐఎస్ఏ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో సుమారు 1000 మంది డిగ్రీ, ఇంటర్ విద్యార్థులతో తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా వరకు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలు నుండి గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 7వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను, విద్యాసంస్థలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీంతో రోజు రోజుకు కళాశాలలు మూసివేత గురవుతున్నాయని, విద్యార్థులకు విద్య అందని సరుకుగా మారిందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి లేక విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని, పేరుకు మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించమని చెప్పడం, పేపర్ ప్రకటనలకే పరిమితం చేస్తున్నారే తప్ప అధికారికంగా నిధులు విడుదల చేయట్లేదని ఆరోపించారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించారు. కళాశాలలు నడపలేక, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, అప్పులు తీర్చలేక, కళాశాలల యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోతూ, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది కళాశాలలో పనిచేస్తున్నారని,వీటి మూసివేత వల్ల వాళ్ళందరూ రోడ్డున పడతారని, నిరుద్యోగం పెరిగిపోతుందని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టోకెన్ అమౌంట్ కాకుండా పూర్తి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఇళ్లతో పాటు అసెంబ్లీని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఫ్ఐఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్, ఏఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎన్సిపి జిల్లా అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## చిర్రకుంటలో ఉచిత కంటి వైద్య శిబిరం

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని చిర్రకుంట గ్రామంలో మంచిర్యాలకు చెందిన పవన్ ఆప్టికల్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుఖేష్ 50 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, చిర్రకుంట గ్రామం మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామెర బాలయ్య, ఒడ్నాల బాపు, ఆర్ఎంపీ వైద్యులు పి ప్రవీణ్, ఎన్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




## సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు కల్వరి చర్చిలో

## ఉపవాస దీక్ష విరమణ వేడుకలు భారీగా తరలివచ్చిన క్రైస్తవులు

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి

సర్వలోకానికి రక్షకుడు ఏసుక్రీస్తు మాత్రమేనని జిల్లాలోని బెల్లంపల్లి కల్వరి చర్చి పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ లు తెలిపారు. బెల్లంపల్లిలో 50 రోజుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమాలు బుధ, గురువారాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండి క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ లో బైబిల్ ప్రాముఖ్యతను, ఏసుక్రీస్తు గొప్పతనాన్ని తెలిసేలా ప్రవచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు, సేవకులు పాల్గొన్నారు.

## ఓయూ వీసీగా ఎం. కుమార్

## నియామకాన్ని స్వాగతిస్తున్నాం...వలిగొండ నరసింహ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 18 ....సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మమైన ఓయూ వీసీ గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ ని నియామకం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలని వలిగొండ నరసింహ ఓయూ విద్యార్థి నాయకులు పేర్కొన్నారు.వందేళ్ల పైగా ఘనమైన చరిత్ర కలిగిన చారిత్రాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయ 29 వ వైస్ ఛాన్స్ లర్ గా చరిత్రలో మొట్టమొదటిసారి అట్టడుగున అక్షరానికి, అవకాశాలకు దూరంగా ఉన్నటువంటి , దళిత, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ ఎం.కుమార్ ని నియామకం చేసినందుకు యావత్ మాదిగ జాతి పక్షాన, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ధన్యవాదాలన్నారు.తెలంగాణ స్వ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తిస్తూ, పదేళ్ల కాలంలో కేంద్ర బిజెపి మోడీ, రాష్ట్ర బిఆర్ఎస్ కేసీఆర్ పరిపాలనలో నిర్లక్ష్యానికి గురైనటువంటి మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులను గుర్తిస్తూ ఉన్నత విద్య నియామకాల్లో మాదిగలు అయిన ప్రొఫెసర్ కుమార్,ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంని నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం.రేవంత్ రెడ్డికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రత్యేకంగా దళిత మాదిగ విద్యార్థుల బహుజన, సబ్బండ వర్గాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్, ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్, కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ పేర్కొన్నారు.



## సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలి

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నెరవేర్చాలని సింగరేణి మైనర్స్,ఇంజనీరింగ్ వర్కర్ యూనియన్(హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఏరియాలోని కేకే 5 గని పై విలేకరులతో మాట్లాడుతూ, కార్మికుల సొంతింటి కల నెరవేరాలంటే కార్మికులు ఉండే క్వార్టర్లను ఎవరి క్వార్టర్లను వారికే శాశ్వతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని సంఘాలు గత పది సంవత్సరాల నుండి కార్మికులకు సొంతింటి కలను నెరవేరుస్తామని, 200 వందల గజాల స్థలం, 20, 30 లక్షల రూపాయల రుణాలు ఇప్పిస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి విఫలమయ్యారని ఆరోపించారు. జాతీయ సంఘమైన హెచ్ఎంఎస్ మాత్రమే కార్మికుల కలను సాకారం అయ్యే విధంగా యాజమాన్యం ఒత్తిడి చేస్తుందని తెలిపారు. సింగరేణిలో దగ్గరదగ్గరగా 70 వేల క్వార్టర్లు ఉండగా, కార్మికులు 40 వేలు మాత్రమేనని, వృధాగా క్వార్టర్లను శిథిలం చేసే బదులుగా, దిగిపోయే ప్రతి కార్మికుడికి తాను నివాసం ఉండే అదే క్వార్టర్ ను శాశ్వతంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, ప్రభాకర్ లు పాల్గొన్నారు.



## రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా (రైతుబంధు) డబ్బులు జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ దాటిపోయి మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులందరికీ ఎకరానికి 7500 రూపాయలు జమ చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోజుకో మాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బెల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు చదువుల దుర్గమ్మ, నాయకులు కొండు సాయికుమార్, ఠాగూర్ శ్యాంసింగ్, ఉప్పరి స్వామి, చదువుల పోచయ్య, మేకార్తి మల్లక్క, జక్కం కమల, భీమక్క, రాజేశ్వరి, పోశక్క, సుప్రియ, రాజక్క, లక్ష్మీకాంత, శంకరమ్మ లు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ టూ టౌన్ విద్యుత్ ఏ ఈ గా రవీందర్ రెడ్డి

మిర్యాలగూడ అక్టోబర్ 18:- (వార్త మిర్రర్) టీజిఎస్పీడిసిఎల్ (విద్యుత్) మిర్యాలగూడ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా రవీందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు త్రీపురారంమండల అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేసి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ప్రారంభంలో మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ గా పని చేశారు. ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.



## అభివృద్ధి పనులను

## వేగవంతం చేయాలి: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి: అక్టోబర్ 18: (వార్త మిర్రర్): నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చేవెళ్ల మ్మెల్యే యాదయ్య అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్ లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయాలన్నారు. ప్రజా పాలన అప్లికేషన్ లను స్వీకరించాలన్నారు. ఉపాధి హామీ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మునిసిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ ఎంపీడీవో లు వెంకయ్య గౌడ్, హిమబిందు, అపర్ణ, సంధ్య, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన న్యాయ దేవత విగ్రహం ఏర్పాటు హర్షనీయం



మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచుడ్ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల లైబ్రరీ హాల్లో నూతన న్యాయదేవత విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయమని పట్టణానికి చెందిన న్యాయవాది వడ్లకొండ రంజిత్ గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో న్యాయదేవత అంటే కళ్లకు నల్లని గంతలు, చేతిలో కత్తి గుర్తుకు వచ్చేవని, కానీ ప్రస్తుతం ఆ రెండు లేకుండా చేతిలో కత్తికి బదులుగా రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని ఉండటమే కాకుండా తలపై కిరీటం, కళ్ళకు గంతులు సైతం తీసివేయడం న్యాయవ్యవస్థకు శుభ పరిణామంగా భావించవచ్చునని తెలిపారు. దీంతో ప్రజలకు న్యాయ వ్యవస్థ పట్ల, రాజ్యాంగం, భారత చట్టాల మీద మరింత గౌరవం కలిగేలా ప్రజలకు సంకేతాలు అందుతాయన్నారు.



## ఉన్నత విద్యా మండలి చైర్మన్ వైస్ చైర్మన్ ల

## సన్మానించిన నోముల శేషు... సైదులు యాదవ్

సికింద్రాబాద్,వార్త మిర్రర్ అక్టోబర్ 18 ...రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్ లు గా ఎన్నికైన బాల కృష్ణారెడ్డి, ప్రొ. ఇటికలా పురుషోత్తం ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఓయూ విద్యార్థి నాయకులు నోముల శేషు, కొమ్మనబోయిన సైదులు యాదవ్, వల్ల మళ్ల సూర్య ప్రకాష్ తదితరులు వారిని ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు



## అక్రమంగా గుడుంబా రవాణా

## ఇద్దరిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

మందమర్రి అక్టోబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామ శివారు ప్రాంతంలోని రైల్వే ట్రాక్ వద్ద అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లాలోని కాసీపేట మండలం మామిడి గూడెం గ్రామానికి చెందిన లావుడ్య వినోద్, చెన్నూరు మండలం లంబడిపల్లి గ్రామానికి చెందిన నాగవత్ రాజశేఖర్ లు కలరు. వీరి వద్ద నుండి హీరో సిడి డీలక్స్ ద్విచక్ర వాహనం, 200 గుడుంబా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని పట్టణ పోలీసులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూ తాజా మాజీ వీసి దిగజారుడు రాజకీయాలు

### నా సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫేక్ లెటర్ ని సీఎంఓ కు అందజేసిన దుండగులు

### ధర్మారపు శ్రీకాంత్ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 18.. గతం లో జేఎన్టీయూ వీసీ అవినీతి అక్రమాలపై సీఎంఓ కి పిర్యాదు చేసిన విషయం తెలిసిందే, దానిని ఉప సంహరించుకుంటున్నట్టు ఒక అబద్ధపు లెటర్ వెలుగులోకి వచ్చింది. దానిపై నా సంతకాన్ని ఫోర్జరీ చేశారని వెంటనే దానిపై చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకి పిర్యాదు చేయడం జరిగిందని ధర్మారపు శ్రీకాంత్ పేర్కొన్నారు ఈ మేరకు ఆయన ఓయులో మాట్లాడుతూ గత విసిగా ఉండి యూనివర్సిటీ పేద విద్యార్థుల ఖజానాకు కన్నాలు వేసి తన అనుచరగణంతో పందికొక్కులా దోచుకొని తినమరిగిన విసి అతని అనుచరులు అనేక అక్రమాలు చేసిన వాటికి అలవాటు పడిన మళ్లీ విసి పదవికి తన వయసురీత్యా అనర్హుడైని తెలిసినప్పటికీ 25కోట్ల వరకు ఖర్చు పెట్టుకుని, అనేక పైరవీలు చేసుకొని తన పాత మిత్రుడినికి సెర్చ్ కమిటీలో నామినేట్ చేయించుకొని , తన నివాసానికి , తాజ్ హెూటల్ కి చెక్కర్లు కొడుతూ ఆయన ప్రసన్నంతో మళ్లీ జేఎన్టీయూ కి విసి అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాడు అనడానికి ఉదాహరణ కొత్త విసిల నియామకాలు వార్తలల్లో ఈయాన పేరు ముఖ్యంగా ప్రస్తావిస్తూ కొన్ని వార్త పత్రికల్లో జోరుగా వార్తలు కూడా రావడం సాక్ష్యాలు. దాన్ని ఆసరాగా చేసుకొని నేనే మళ్లీ వస్తున్నా అని యూనివర్సిటీలో వీరి అనుచరబృందంతో జోరుగా ప్రచారం చేసుకుంటున్నాడన్నారుఒక వైపు మేము తను చేసిన అక్రమాలపై విచారణ చేపట్టాలని కొత్త విసి ల నియామకం లోపు హైడ్రా తరహాలో లాగా అన్ని యూనివర్సిటీ లను ప్రక్షాళన చెయ్యాలని, ఈ ప్రభుత్వం చేస్తుందనే భావనతో కోరాము. కానీ, నేడు చూస్తున్న సమీకరణాలను పరిస్థితులు చూస్తుంటే కట్ట నరసింహ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు చిరునామాగా మారుతున్నాడు. మేము ఇచ్చిన పిర్యాదు విరమించుకుంటున్నట్టు ఒక ఫేక్ లెటర్ ని నా సంతకాన్ని ఫోర్జరీ చేసి సిఎంఓ కి సమర్పించడం చూస్తుంటే సిగ్గేస్తుందన్నారు. ఇంతటి ఘనుడికి మళ్లీ జేఎన్టీయూ హైదరాబాద్ కి వీసిగా నియమిస్తే యూనివర్సిటీని అంగట్లో తూకం వేస్తాడని తెలుపుతూ ఈ అవినీతిలో బాగస్వాములుఅయినా అందరినీ బొరియల్లో నుండి బయటికి లాగాలని ఈ ప్రభుత్వాన్ని కొరుతున్నామని ధర్మారపు శ్రీకాంత్ పేర్కొన్నారు



## వివిధ బాధిత కుటుంబాలను

## పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 18

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన నాయకులు పాంపర్తి లింగన్న భార్య పాంపర్తి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా అదే గ్రామానికి చెందిన పాంపర్తి గంగయ్య అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, గ్రామానికి చెందిన మాజీ రిటైర్డు ఉద్యోగి తొడేటి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.వారి వెంట పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు శేఖర్ గౌడ్, తోట లక్ష్మణ్, మైదం ప్రభాకర్, మరిపెల్లి రాజేశం, పురాణం రాజేందర్, ముదిగాం రాజేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.సారంగాపూర్ మండలం రంగ పెట్ గ్రామానికి చెందిన తీరందాస్ రాజీరెడ్డి అనారోగ్యం తో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వారి వెంట పాక్స్ వైస్ చైర్మన్ బాపి రాజు,మాజీ సర్పంచ్ లు ఆనంద్,వెంకటేష్, నాయకులు ఆతిరుపతి, నాంపల్లి,లవాన్, కిషన్, రమేష్, తదితరులు ఉన్నారు. సారంగాపూర్ మండల నాగునూర్ గ్రామానికి చెందిన ఏవుసం రాజయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట పాక్స్ వైస్ చైర్మన్ బాపి రాజు,మహేష్, ఏవూసం గంగూలు,తదితరులు ఉన్నారు.



## ప్రమాద సూచికలు పట్టించుకొని అధికారులు

### మూల మలుపుల వద్ద పడిపోయిన ప్రమాద సూచిక బోర్డు లు

### వేగ నియంత్రణ, రేడియం స్టిక్కర్ బోర్డు లేక నిత్యం ప్రమాదాలు

### చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

చందంపేట అక్టోబర్ 18 వార్త మిర్రర్ :

చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి, ధర్మతండ, బంజారా తండా, గుంటిపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు మూలమలుపులతో మారడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారిపై ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన సూచికల బోర్డులు కొన్నిచోట్ల పడిపోగా మరికొన్నిచోట్ల సూచికల బోర్డులు ఏర్పాటు చేయటం గమనార్హం.మూలమలుపుల వద్ద ఏపుగా పెరిగిన చెట్లతో ఎదురుగా వచే వాహనాలు కనిపించక పోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.ఈ రోడ్డుపై వాహనదారులు ప్రయాణం చేయాలంటేనే అరచేతిలో ప్రాణం పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొంతకాలంగా ఈ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో గాయపడిన వారు ఎందరో. నిత్యం వందలాది మంది వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తూ వెళ్తూంటారు.దేవరకొండ- డిండి రహదారిపై ప్రమాద, మూల మలుపుల సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రేడియం స్టిక్కర్లు లేక రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రెండేళ్ల వ్యవధిలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి, ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు నిర్లక్ష్యం వీడట్లేదు.వాహనదారులు వేగ నియంత్రికల దగ్గరకు వెళ్తే కానీ అవి కనిపించని పరిస్థితి. మూల మలుపులు, వేగ నియంత్రికల వద్ద సూచిక బోర్డులు,రాత్రి సమయంలో వాహనదారులకు కనబడేలా రేడియం స్టిక్కరింగ్ లేకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించిమాలమలుపుల వద్ద సూచిక బోర్డులను పునరుద్ధరించాలని కంప చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.